www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్

శుక్రవారం 13 జనవరి 2023

విజేత స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

దిలావర్‌పూర్ : మండల కేంద్రంలోని విజేత స్కూల్‌లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు గాలి పటాలు ఎగరేస్తూ కేరింతలు కొడుతూ ఉత్సాహంగా గడిపారు. బాలికలకు రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రకటించారు. ఈ సందర్భంగా



ప్రిన్సిపాల్ కె.రజిత సంక్రాంతి పండుగ విశేషాలను పిల్లలకు తెలియజేస్తూ గాలిపటాలు ఎగురవేయడం, రంగవల్లుల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుఖేష్, సతీష్, నవీన్, రాజశేఖర్, చంద్రకళ, నాగమణి, అమృత, సుస్మిత, రజిత, మనోజ్ఞ, నిర్మల, నిఖిత, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

నవతెలంగాణ-ఇచ్చోడ



రక్తహీనతతో బాధపడుతున్న అనాథ రాజమణికి మెరుగైన వైద్యం అందించాలని ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి వైద్యులను కోరారు. గురువారం రిమ్స్‌లో మండల కేంద్రానికి చెందిన రాజమణి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఎంపిటిసి శివకుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ లోక శిరీష్‌రెడ్డితో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగికి కేవలం 2గ్రాముల రక్తం మాత్రమే ఉందని, ఇప్పటి వరకు రెండు రక్తం బాటిళ్లు పెట్టినట్టు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

ఘనంగా స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు



నవతెలంగాణ - రెబ్బెన

స్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని గోలేటిలో బస్టాండ్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ భారత యువత మదిలో నిరంతరం వెలిగే జ్ఞానజ్యోతి స్వామి వివేకానంద అని, ప్రపంచ దేశాలకు భారతదేశం గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని, కీర్తి ప్రతిష్ఠతను వెలిగెత్తి చాటిచెప్పిన భారతమాత ముద్దుబిడ్డ అని పేర్కొన్నారు. మానవసేవే మాధవసేవగా ఇనుప కండలు, ఉక్కు నరాలు కలిగిన యువశక్తి భారతదేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వై కృష్ణకుమారి, జిల్లా ఉపాధ్యక్షులు గుల్బం చక్రపాణి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుస్మ విజయ, జిల్లా నాయకులు మాత్రోత్ రాంబాబు, అజ్మెర సురేష్, మండల ప్రధాన కార్యదర్శులు జగన్నాథ ఓదెలు, పులికుంట ఉప సర్పంచ్ శృతి, గోలేటి పట్టణాధ్యక్షుడు బత్తిని రమేష్, ప్రధాన కార్యదర్శి తోట రాజేష్, ఉపాధ్యక్షుడు డోంగ్రి లస్మయ్య, రామగిరి సతీష్, బత్తిని రఘు పాల్గొన్నారు.

సింగరేణి హైస్కూల్‌లో..

బెల్లంపల్లి ఏరియా గోలేటిలోని సింగరేణి హైస్కూల్‌లో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పర్సనల్ మేనేజర్ ఐ లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ స్వామి వివేకానంద చూపిన మార్గంలో పయనిస్తే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. భారత ఔన్నత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు. ఆయన సేవలను, ప్రసంగాల గొప్పతనాన్ని క్లుప్తంగా వివరించారు. అనంతరం ఇంధన పొదుపు అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి జీకె కిరణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు సంతోష్, ఉపాధ్యాయులు ఆర్ల రెడ్డి పాల్గొన్నారు.

ఆడబిడ్డకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

నస్పూర్ : ఆడబిడ్డకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. గురువారం నస్పూర్ మున్సిపాలిటీకి చెందిన 64 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల తల్లికే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఇస్తున్నామన్నారు. ఆడపిల్ల పెండ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదన్న ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టి పేదలకు అండగా నిలిచిందని తెలిపారు. బాలింతలకు, గర్భిణులకు అంగన్‌వాడీల ద్వారా పాలు, గుడ్లు, మంచి భోజనాన్ని అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అక్కురి సుబ్బయ్య, పార్టీ ముఖ్యనాయకులు, పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బడీడు పిల్లలు బడికే వెళ్లాలి



గుడిహత్నూర్ : బడీడు వయస్సు పిల్లలు పనులకు వెళ్లడం సరికాదని, బడికే వెళ్లాలని సెక్టోరియల్ అధికారి ఉదయశ్రీ సూచించారు. గురువారం మండలంలోని సీతాగోంది, జవహర్‌నగర్ ఆపరేషన్ ముస్కాన్ కింద ఇద్దరిని బాలకార్మికులను గుర్తించగా, తల్లిదండ్రులతో సమావేశమై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. బడికి వెళ్లాల్సిన వయస్సులో బడికి కాకుండా పనులకు పంపడం నేరం అవుతుందన్నారు. చదివిస్తే వారికి బంగారు భవిష్యత్తును ఇచ్చిన వారవుతారన్నారు. ఇకపై పనులకు వెళ్లకూడదని, బడికి వెళ్లి బాగా చదువుకోవాలని బాలలకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు సూజత్‌ఖాన్, నర్సయ్య, సీఆర్పీలు సావిందర్, రమేష్ ఉన్నారు.

గిరి విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలి



ఉట్నూర్ : గిరి విద్యార్థులు చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణిస్తూ ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కన్నాపూర్ సర్పంచ్ పెందుర్ జుగాదిరావ్ అన్నారు. ఇటీవల అరకులో నిర్వహించిన జాతీయ ఫొటోగ్రఫీ ల్యాండ్ స్కేప్ విభాగంలో కన్నాపూర్‌కు చెందిన సిడాం మౌనిక ప్రతిభను చాటింది. గోల్డ్ మెడల్‌తో ఇంటికి రావడంతో గ్రామస్తులు ఆ విద్యార్థినికి స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జుగాదిరావ్ మాట్లాడుతూ అత్యంత మారుమూల ప్రాంతాల్లో కన్నాపూర్ ఒకటని, గ్రామం నుండి ఆదివాసీ విద్యార్థి డిగ్రీ చదువుకుంటూ ఫొటోగ్రఫీ ల్యాండ్ స్కేప్ విభాగంలో పోటీల్లో పాల్గొనడమే గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నైతం దర్యవంతి, గ్రామ పటేల్ నైతం చిత్రు పటేల్, కార్యదర్శి పండిత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. ఎంపీపీ చీపురుశెట్టి శంకరయ్య అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం ఉంటుందన్నారు. పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు తమ నివేదికలతో విధిగా హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

- జెడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్

నవతెలంగాణ-ఉట్నూర్

స్వామి వివేకానందను నేటి యువత స్ఫూర్తి గా తీసుకోవాలని జెడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ సూచించారు. వివేకానంద జయంతి వేడుకలు గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటుగా స్థానిక వివేకానంద చౌక్, ఎన్టీఆర్ చౌక్‌లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జెడ్పి చైర్మన్ రాథోడ్ జనార్దన్ యువతనుద్దేశించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలంటే, తల్లిదండ్రులు, గురువుల ఆశయాలను నెరవేర్చాలంటే కచ్చితంగా చదువుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లక్కేరావ్, నాయకులు సట్ల అశోక్, శ్రీనివాస్, తిరుపతి, లక్ష్మణచారి, లింగాగౌడ్, దావుల రమేష్ పాల్గొన్నారు.



ముధోల్ : మండలంలోని అక్షర, రబీంద్రా పాఠశాలలో గురువారం జాతీయ యువ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేశారు. విద్యార్థులు వివేకానందుని వేషధారణలో వచ్చి వివేకానందుడు ఇచ్చిన సందేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌లు సాయినాథ్, సుభాష్, రాజేందర్ మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు వివేకానందుడు చూపిన బాటలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రతాప్, మాధవ్‌రావ్, సంతోష్, విజయ్, సురేష్ పాల్గొన్నారు.

బాసర : స్వామి వివేకానంద జయంతి వేడుకలను మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో యువకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి అభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 47 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయినాథ్ పటేల్, మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సాయినాథ్, రమేష్ పాల్గొన్నారు.

భైంసా : వివేకానందుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని బిజెపి నియోజకవర్గ నాయకులు రామారావు పటేల్ అన్నారు. గురువారం వివేకానంద జయంతిని పురస్కరించుకొని భైంసాలోని సుభద్ర వాటిక సరస్వతీ శిశు మందిర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారత సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత స్వామి వివేకానందకు దక్కుతుందన్నారు. ఆయన రచనలు ప్రపంచానికి ఎంతో మార్గదర్శనం చేశాయన్నారు. తల్లిదండ్రులను మించిన దైవం లేదని, తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. 39 సంవత్సరాల వయసులోనే మృతి చెందడం జరిగిందన్నారు. కొన్నాళ్లపాటే ఉన్న ఆయన దేశం కోసం ఎన్నో సేవలు చేశారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ బాధ్యులు మంచి గంగయ్య నాగమణి లింగన్న, ప్రధానోపాధ్యాయులు దేవేందర్, కౌన్సిలర్ చందులాల్, నాయకులు వడ్నప్ శ్రీనివాస్, తూముల దత్తాత్రేయ, చోండి రాజేశ్వర్ పాల్గొన్నారు.

తలమడుగు : నేటి యువతకు మార్గదర్శకుడైన స్వామి వివేకానంద అడుగుజాడల్లో యువకులు నడవాలని తలమడుగు, లింగి, దేవాపూర్ యువజన సంఘాల నాయకులు కోరారు. గురువారం మండలంలోని పలు గ్రామాలలో యువకులు యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం వివిధ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. స్వామి వివేకానంద ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు వక్తలు కోరారు. కష్టపడి చదివి రానున్న పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయులు రమాకాంత్, మహేష్, గోవర్ధన్, శివశక్తి యువజన సంఘం సభ్యులు జక్కుల రవీందర్, గుమ్ముల అభినవ్, తలారి రమాకాంత్, హైమద్, సాయినాథ్, అశోక్, వంశీ, పద్మాకర్‌రెడ్డి, పొచ్చన్న, మేకల రవికాంత్ పాల్గొన్నారు.

సిరికొండ : మండల కేంద్రంలో గురువారం యువసేన ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత ఆయన చూపిన బాటలో నడుచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో యువసేన సంఘం అధ్యక్షుడు సాయిని స్వామి, సభ్యులు మల్లేష్, ప్రవీణ్, సాయికృష్ణ, రవి, గంగాధర్, మహేష్, భుమేష్, రాజు పాల్గొన్నారు.



భైంసాలో..



తలమడుగులో..

ఎత్మసూర్‌నగర్‌లో మెస్రం వంశీయుల పూజలు



నవతెలంగాణ-ఉట్నూర్

ప్రతి పుష్యమాసంలో మెస్రం వంశస్థుల ఆరాధ్యదైవం నాగోబా పూజ సమీపిస్తున్న తరుణంలో పవిత్ర గంగజాలం కోసం జన్నారంలోని గోదావరికి బయలు దేరిన విషయం తెలిసిందే. పవిత్ర గంగ జలంతో తిరుగు ప్రయాణంలో పాదయాత్రగా బుధవారం రాత్రి ఉట్నూర్‌కు చేరుకున్నారు. మండల కేంద్రంలోని కేబి ప్రాంగణం సమీపంలో ఉన్న ఎత్మసుర్ నగర్‌లో బస చేశారు. వారికి స్థానిక వంశీయులు స్వాగతం పలికారు. సహపంక్తి భోజనాలు చేసి సేద తీరారు. గురువారం తిరిగి కేస్లాపూర్ బయలుదేరే సమయంలో గంగ జలానికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి జెడ్పి చైర్మన్ రాథోడ్ జనార్దన్, ఏటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లక్కేరావ్, ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, నాగోబా ఆలయ కమిటీ ఛైర్మన్ తుకారాం, మెస్రం వంశీయులు మెస్రం శేఖర్, డాక్టర్ మెస్రం మనోహర్, కటోడా మెస్రం కోసు, మెస్రం తిరుపతి, మెస్రం చిన్నూ పటేల్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

ఆటల్లో, నిత్యజీవితంలో గెలుపోటములు సహజమని, వాటిని స్పోర్టివ్‌గా తీసుకుంటూ ప్రయత్న లోపం లేకుండా ముందుకెళ్లాలని మాజీ ఎంపీ గొడం నగేష్ అన్నారు. గురువారం మండలంలోని జాతర్ల గ్రామంలోని ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని, మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా, ధైర్యశాలిగా ఒక క్రీడాకారుడు మాత్రమే ఉంటాడని తెలిపారు. క్రీడలు ఎంతో ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. పాల్గొనడం ముఖ్యమని, బహుమతులు కాదని తెలిపారు. గెలుపోటములతో సంబంధం లేకుండా స్నేహపూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. ప్రథమ బహుమతి రూ.25వేలు, ద్వితీయ బహుమతి రూ.15వేలతో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి జట్టుకు మెమొంటోలు అందజేయనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎంపిపి తుల శ్రీనివాస్, ఇచ్చోడ ఎంపిపి నిమ్మల ప్రీతంరెడ్డి, జెడ్పీటీసీ రాజు, బోథ్ పిఏసిఎస్ ఛైర్మన్ కదం ప్రశాంత్, మాజీ జెడ్పీటీసీ నారాయణ, సర్పంచులు జ్ఞానేశ్వర్, ఎంపీటీసీలు నాయకులు నాణెం రమణ, అల్కే గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, సూది నందు, భోజారెడ్డి, భూమన్న పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- కెరమెరి

కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పెందూర్ మోతీరాం, వైస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్ కలాం అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులకు కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ నెల 18 నుండి నిర్వహించే కంటి వెలుగుపై పలు సూచనలు చేశారు. 18 ఏండ్లు పైబడిన వారందరు కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఉచిత కంటి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. దృష్టి లోపాలున్న ప్రజలకు కళ్ల జోడు అందజేయనున్నారని చెప్పారు. 100 రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంపై ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణగౌడ్, సర్పంచులు కుంరం నాణేశ్వర్, తొడసం జగన్నాథ్‌రావ్, అదే నారాయణ, సుమిత్రా బాయి, ఎంపిటిసి సకారాం, ఉప సర్పంచ్ నిసార్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శులు మల్లేష్, సతీష్‌రావ్, అవినేశ్వర్ పాల్గొన్నారు.

రెబ్బెన : ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనంద్ అధ్యక్షతన బుధవారం రెండో విడత కంటి వెలుగు పథకంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అంధత్వాన్ని నివారించి పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కంటి వెలుగు పథకాన్ని అమలు



రెబ్బెనలో మాట్లాడుతున్న ఎంపీపీ

చేస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 18 నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు రెండో విడతలో కంటి సమస్యలున్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు అక్కడే ఇస్తారని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించి కంటి పరీక్షలకు హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గజ్జెల సత్యనారాయణ, జెడ్పీటీసీ సంతోష్, ఎంపీడీఓ సత్యనారాయణసింగ్, ఎంపీఓ అమ్జత్‌పాషా, రాకేష్, వెంకటేశ్వర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సెక్రటరీలు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు అలిశెట్టి ప్రభాకర్



నవతెలంగాణ-తాండూర్

పేదల ఆకలిని అక్షరబంధం చేసిన సృజనాత్మక కవి, రచయిత అలిశెట్టి ప్రభాకర్ చిరస్మరణీయుడని బెల్లంపల్లి సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు అన్నారు. గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో లాంగ్వేజ్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి రచయిత అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణలోని కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో పీడన, హింస తీవ్రంగా ఉన్న భూస్వామ్య గ్రామాల్లోని దయనీయమైన పరిస్థితులను, పేదల ఆకలిని అక్షరబద్ధం చేసిన గొప్ప సృజనశీలి అలిశెట్టి ప్రభాకర్ అని అన్నారు. ఆయన రాసిన చిన్నచిన్న కవితా ఖండికలు నాడు యువతను ఎంతో ప్రభావితం చేశాయన్నారు. పేదల జీవితాలను అక్షరబద్ధం చేయడమేకాకుండా సమాజాన్ని చైతన్య పరిచాయన్నారు. కార్యక్రమంలో లాంగ్వేజ్ క్లబ్ అధ్యక్షులు కోట రాజకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జిన్నింగు మిల్లు కార్మికుల నిరసన



కౌటాల : జిన్నింగు మిల్లు కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని జిన్నింగు మిల్లు కార్మికుల సంఘం అధ్యక్షుడు గోగర్ల తిరుపతి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని జిన్నింగు మిల్లు వద్ద కార్మికులతో కలిసి నిరసన తెలిపి తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన పత్తికి ధర పెంచి జిన్నింగు మిల్లు కార్మికులను ఆదుకోవాలన్నారు. పత్తికి గిట్టుబాటు ధర లేకపోవడం, మిల్లు వద్దకు రైతులెవరు పత్తి తీసుకురాకపోవడంతో పనిచేసే కార్మికులు పనిలేక పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి క్వింటాల్‌కు రూ.12 వేలు ధర చెల్లించి అటు రైతులను, ఇటు కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో జిన్నింగు మిల్లు కార్మికులు పాల్గొన్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

తాండూర్ : బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ భోగి మంటలను వెలిగించి ఉత్సవాలను ప్రారంభించారు. భోగి, సంక్రాంతి పండగ విశిష్టతను ప్రిన్సిపాల్ వివరించారు. విద్యార్థులు వివిధ వేషధారణతో వచ్చి గాలి పటాలను ఎగురవేసి ఆనందంలో మునిగిపోయారు. విద్యార్థినులకు రంగోలి పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ యం. రాజారమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



నవతెలంగాణ-తాండూర్

యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ కుమార్ అన్నారు. గురువారం సర్కిల్ కార్యాలయ ఆవరణలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి రక్షణ శాఖలో ఉన్నతమైన ఉద్యోగాలు పొందవచ్చునని తెలిపారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం కలుగుతుందని తెలిపారు. నిరంతర వ్యాయామం, ఆటలతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. శారీరక శ్రమ వల్ల మానసిక ఒత్తిడి దూరమై ప్రశాంతత లభిస్తుందన్నారు. యువత సెల్ ఫోన్లతో కాలం వృథా చేయొద్దని తెలిపారు. ప్రణాళిక లేని జీవితం పరిస్థితులు తారుమారయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ పోటీల్లో 28 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బానయ్య, మార్కెట్ చైర్మన్ నిరంజన్ గుప్తా, తాండూర్ ఎస్సై సమ్మయ్య, భీమిని ఎస్సై వెంకటేష్, కన్నెపల్లి ఎస్సై సురేష్, తాండూరు సర్పంచ్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తే సురక్షితంగా గమ్యానికి



నవతెలంగాణ - రెబ్బెన

నిబంధనలు పాటిస్తే సురక్షితంగా గమ్యానికి చేరుకోవచ్చని హెల్త్ ఆఫీసర్ లలిత అన్నారు. రోడ్డుభద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం బెల్లంపల్లి ఏరియా గోలేటి పీహెచ్‌సీలో ఉద్యోగులకు సురక్షిత ప్రయాణం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియా ఆస్పత్రి హెల్త్ ఆఫీసర్ లలిత మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధులకు హాజరవుతున్న సమయంలో తప్పనిసరిగా ద్విచక్ర వాహనంపై వచ్చేటప్పుడు హెల్మెట్, కారులో వచ్చేటప్పుడు సీటుబెల్టు తప్పకుండా ధరించాలన్నారు. గమ్యం చేరడానికి ఆలస్యమైన ఫర్వాలేదు కానీ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా మరవకూడదని తెలిపారు. చిన్నపిల్లలకు రక్షణ లేకుండా ద్విచక్ర వాహనంపై వెనుకభాగంలో కూర్చోనివ్వద్దన్నారు. కార్యక్రమంలో డీజీఎం(సీహెచ్‌పీ) జాడె భీంరావు, ఎలక్ట్రికల్ మెకానికల్ ఇంజనీర్ రాజు, ఫిట్ కార్యదర్శి మెరుగు రమేష్, సమ్మయ్య, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన శ్యాంనాయక్

నవతెలంగాణ-కడెం



చిన్న బెల్లాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మతలపురం శేఖర్ తల్లి ఇటీవల మృతి చెందగా గురువారం వారింటికెళ్లి బాధిత కుటుంబాన్ని జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు అజ్మీరా శ్యామ్ నాయక్ పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బసుది రమేష్ ఇటీవలే మరణించగా వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబీలను పరామర్శించారు. ఆయన వెంట ఎఆర్ఎస్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు శంకర్ నాయక్, గ్రామ సర్పంచ్ శ్రీకాంత్, ఎంపీటీసీ, సుద్దాల జగన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వేణుగోపాల్, వైస్ ఎంపీపీ కట్ట శ్యామ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సత్తన్న, చెన్నూ మల్లేష్ యాదవ్, యువ నాయకులు మాల్యాల రాజు యాదవ్ ఉన్నారు.

అటవీ అధికారులపై చర్యలు తప్పవు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



అటవీ సంపదను కాపాడకపోతే సిబ్బందిపై చర్యలు తప్పవని ఎఫ్‌డిఓ బార్నోబా హెచ్చరించారు. గురువారం రేంజ్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం అటవీ రేంజ్ పరిధిలోని వాల్గొండా, గోపాల్‌పూర్ అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు. అటవీ ప్రాంతం నుంచి ప్రతిరోజూ కన్నాపూర్ మీదుగా దస్నాపూర్ వయా హర్యాపూర్ మీదుగా రాత్రి పూట ఇసుకతో పాటు టేకు దుంగలను స్మగ్లర్లు, గుత్తేదారులు తరలిస్తున్నారన్నారు. అటవీ శాఖ సిబ్బంది హస్తం ఉంటే వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎఫ్ఆర్ఓ శీలానంద్ ఉన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అవకాశాలను అందిపుచ్చుకుని ఉపాధి పొందాలని, స్వయం సంవృద్ధి సాధించాలని ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని వైటీసీలో యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరంతోపాటు జాబ్‌మేళా నిర్వహించారు. మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు పొందాలని, ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. అంతకుముందు వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఆయన స్ఫూర్తిని కొనియాడారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

వివేకానంద చౌక్‌లో...

మహనీయుల చరిత్రను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, వారి అడుగు జాడల్లో నడవాలని ఏఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆదిలాబాద్ పట్టణంలోని వివేకానందచౌక్‌లో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ శైలజ, డీఎస్పీ ఉమేందర్, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఆదిలాబాద్‌టౌన్ : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంలో సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వివేకానందుని 160వ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఎస్పీ ఉమేందర్‌ను సమితి సభ్యులు శాలువతో సత్కరించారు. అనంతరం సమితి సభ్యులతో కలిసి స్వామి వివేకానంద చిత్ర పటానికి డిఎస్పీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి, ప్రధాన కార్యదర్శి గెడం మాధవ్, తోట పరమేశ్వర, రాకేష్ ఖత్రి, ఉరాడే సుభాష్, మహిపాల్, చౌహన్ శశికళ, శంకర్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు రాజేశ్వర్ కొత్తవార్ పాల్గొన్నారు.

ఖానాపూర్ రూరల్ : బీజేవైఎం ఆద్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో గురువారం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. యూత్ రన్‌ను స్థానిక సాయిబాబా ఆలయం నుంచి వివేకానంద చౌక్ వరకు నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంబి జెడ్పీటీసీ జానకీ భాయి, సతనపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పడాల రాజశేఖర్‌లు పాల్గొని ప్రసంగించారు. యువత వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో... ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు. ప్రిన్సిపల్ మహమ్మద్ అబ్దుల్ హమీద్ యువత వివేకానంద బోధనలను స్ఫూర్తిగా తీసుకొని దేశ భవిష్యత్‌కు బాటలు వేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

బోథ్ : మండల కేంద్రంతో పాటు సోనాల అయా గ్రామంలో 160వ వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ప్రినిపల్ కృష్ణ చైతన్య, ఉపాధ్యాయులు ఇస్త్రారి, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యుడు జీవీ రమణ, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గొల్ల రాజు, సభ్యులు జక్కుల వెంకటేష్, ఏర్ల అఖిల్, కొట్టురి ప్రవీణ్, పాల్గోన్నారు.

సారంగాపూర్ : మండలంలోని చించోలి(బి) గ్రామంలో వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ రమేష్, ఎంపీటీసీ ఎస్.వెంకట రమణారెడ్డి, నాయక్ పోడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శంకర్, ఉప సర్పంచ్ పోశెట్టి, వీడీసీ ఉపాధ్యక్షుడు బక్కన్న పాల్గొన్నారు.

నార్నూర్ : స్వామి వివేకానంద జయంతి వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్, తాడిహత్నూర్ గ్రామంలోని సేవాదాస్ స్కూల్‌లో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను ఉపాధ్యాయులు విద్యార్థులను వివరించారు. పాఠశాల నిర్వాహకులు సిబ్బంది రాజు, రోహిణి, లలిత, సౌజన్య, వీణ పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌టౌన్‌లో...



భైంసాలో...


నార్నూర్‌లో...


సారంగాపూర్‌లో...



ఖానాపూర్ రూరల్‌లో...

ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వే లైన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్



కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వే లైన్ పనుల మంజూరిపై రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడానికి ముందుకు రావడంలేదని, కేంద్ర రైల్వే శాఖ పూర్తిగా బడ్జెట్ నిధులను భరించి ఈ పనులను పూర్తి చేయాలని ఎంపీ సోయం బాపురావు కోరారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి పలు రైల్వే సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వే లైన్ మంజూరి కోసం 50 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని గతంలో లేఖ ఇచ్చిన తెలంగాణ మంత్రులు ప్రస్తుతం దాని ఊసెత్తడం లేదని రానున్న బడ్జెట్‌లో కేంద్రమే పూర్తిగా భరించే విధంగా చొరవ చూపాలని ఎంపీ కోరారు. అదేవిధంగాఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం కొన్ని రైళ్ల రాకపోకలను పొడిగించి మరికొన్ని నిలిచిపోయిన రైల్వే లైన్లను తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ప్రస్తుతం సికింద్రాబాద్ నుండి సిర్పూర్ వరకు నడుస్తున్న భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌ను బల్లార్షా వరకు పొడిగించి జిల్లా ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగుపరచాలని కోరారు. అదేవిధంగా దంపూర్ ఎక్స్‌ప్రెస్ 12791 సికింద్రాబాద్-నాగపూర్ రైలు, హౌరా నుండి నాగపూర్ వరకు సిర్పూర్ కాగజ్నగర్ మీదుగా నడుస్తున్న రైళ్ళ సమయాలను ప్రయాణికులకు అణువుగా క్రమబద్ధీకరించి ఈ రెండు రైళ్ల లింక్‌ను కలపాలని ఎంపి కోరారు. అదేవిధంగా సిర్పూర్ కాగజనగర్ పట్టణంలోని సంజీవయ్యనగర్ కానీ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రైన్ 12722, 13723 దక్షిణ ఎక్స్‌ప్రెస్, హజ్రత్ నజీముద్దీన్ రైళ్లను సిర్పూర్ కాగజ్‌నగర్‌లో నిలిచే విధంగా చూడాలని ఎంపీ కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి రానున్న రైల్వే బడ్జెట్‌లో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఎంపి తెలిపారు.

ముందస్తుగా సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-ముథోల్

మండల కేంద్రంలోని అక్షర, శిశుమందిర్, వివేకానంద, ఫ్యూచర్ పాఠశాలల్లో గురువారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలును ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు హరిదాసు, బసవన్న వేషధారణలో పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి పాటలపై నత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. అలాగే ముగ్గులపోటీలు నిర్వహించారు. విద్యార్థులు గాలి పటాలను ఎగురవేస్తూ ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె.సుభాష్, ప్రవీణ్, పీరాజి, సారథి రాజు, ఉపాధ్యాయులు మాధవ్ రావ్, సంతోష్, విజయ్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మతదేహం లభ్యం

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని ప్యారామూర్ గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైందని ఎస్సై కృష్ణ సాగర్‌రెడ్డి తెలిపారు. మృతుని తల భాగం కుళ్లిపోయి ఉందని, సుమారు 40 సంవత్సరాల వయస్సు, ఫుల్ షర్ట్ ధరించి కుడి చేతికి ఓం గుర్తుతో దారం ఉందని పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు రూరల్ సీఐ 9440795017, ఎస్సై 9440795019 మొబైల్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ముగిసిన పింక్ బాల్ టెస్ట్ క్రికెట్ మ్యాచ్



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్.

పట్టణంలోని బెల్లూరి క్రికెట్ మైదానంలో క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణా అధ్వర్యంలో తొలిసారి నిర్వహించిన పింక్ బాల్ టెస్ట్ మ్యాచ్ గురువారం ముగింపు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ పాల్గొని మొదట క్రీడాకారులకు చైర్మన్ పింక్ బాల్‌ని పరిచయం చేశారు. అండర్ 14 విభాగంలో మూడు రోజులు నిర్వహించిన ఈ క్రికెట్ క్రీడాలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు భహుమతులు ప్రదానం చేసి అభినందించారు. అనంతరం సరదాగా క్రికెట్ ఆడి అక్కడున్న వారిని ఉత్సాహపరిచారు.

పౌష్టికాహార కిట్ల పంపిణి



నవతెలంగాణ-గుడిహత్నూర్

రక్తహీనత నివారించేందుకు ప్రభుత్వం పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తుందని మెడికల్ ఆఫీసర్లు శ్యాంసుందర్, సాయిప్రియ తెలిపారు. గురువారం ఆరోగ్య కేంద్రంలో కిట్లను పంపిణీ చేశారు. గర్భిణులు కిట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

పంటల వివరాలు నమోదు

నవతెలంగాణ-కౌటాల



మండలంలోని గుండాయిపేట్ శివారులో నిర్దేశించిన 20. సర్వే నంబర్లలోని పంటలను క్రాప్ బుకింగ్ యాప్‌లో మండల వ్యవసాయ అధికారి పాలకుర్తి రాజేష్ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు వచ్చే చీడ పీడలు గురించి, వాటికి వాడే మందుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట ఏఈఓ చౌదరి అంజన్న రైతులు ఉన్నారు.

ఆదివాసీ సంస్కృతి చాలా గొప్పది



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదివాసీ సంస్కృతి సంప్రదాయం చాలా గొప్పవని వాటి పరిరక్షణకు ఆదివాసీలు కాపాడుకోవాలని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం డీసీసీబీ కార్యాలయంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) క్యాలెండర్‌ను డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ గిరిజన సంప్రదాయాలు, సంస్కృతి తెలిపేలా క్యాలెండర్ రూపొందించిన టీఏజీఎస్ నాయకత్వాన్ని అభినందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పూసం సచిన్, ఉపాధ్యక్షుడు లంక రాఘవులు, డీసీసీబీ ఆదిలాబాద్ బ్యాంకు సీఈఓ, టీఏవీఎస్ జిల్లా కార్యదర్శి బైరి సోమేష్, నేతలు కుంరం దీపక్, సంతోష్, బీఆర్ఎస్ భీంపూర్ మండల అధ్యక్షులు నాగన్న పాల్గొన్నారు

పేదలకు దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొనాల గ్రామ ఎస్సీ కాలనీలోని నిరుపేద వృద్ధ మహిళలకు గురువారం తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. సొసైటీ సభ్యుడు తుల అజయ్ కుమార్ దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని వృద్ధులకు చలి నుంచి కాపాడుకునేందుకు తమ సొసైటీ తరపున ఉచితంగా దుప్పట్ల పంపిణీ చేస్తున్నామన్నారు. సొసైటీ తరపున రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృత్‌రావు పాటిల్, సభ్యులు సంతోష్, చెట్లపల్లి సుధీర్ కుమార్, బి రవీందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఐటీ టవర్ పనులను పరిశీలించిన చైర్మన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని తాత్కాలిక ఐటీ టవర్‌ను రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఇటీవల సందర్శించిన సమయంలో మౌలిక వసతుల కల్పన కోసం కోటిన్నర రూపాయల నిధులను మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో ఐటీ టవర్ వద్ద మౌలిక వసతుల కల్పన కోసం జరుగుతున్న వివిధ పనులను మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ గురువారం పర్యవేక్షించి సంబంధిత అధికారులతో చర్చించారు. ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీ సేవలను విస్తరింపజేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తలంపుతో ఐటీ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్యతను ఇస్తున్న వేళ ఉద్యోగులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి మంత్రి సత్వరమే స్పందించడం ఆయన చిత్తశుద్ధికి అద్దం పడుతోందని ఈ సందర్భంగా చైర్మన్ తెలిపారు. ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా ఎదగాలాని ఆకాంక్షించారు.

'కంటి వెలుగు' ఏర్పాట్లపై కలెక్టర్ విస్తృత పర్యటన

నవతెలంగాణ-భైంసా

ఈ నెల 18 నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ పరిశీలించారు. అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడేతో కలిసి గురువారం మండలంలోని దేగాం, గణేష్‌నగర్‌లో విస్తృతంగా పర్యటించి కంటివెలుగు శిబీరాల ఏర్పాట్లను పరిశీలించారు. జనవరి 18 నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకొని సన్నద్ధంగా ఉండాలని సూచించారు. 100రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో అన్ని బృందాలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజు రూరల్‌లో 300, అర్బన్‌లో 400 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం ఏరోజు కారోజు షెడ్యూల్ తయారు చేసి షెడ్యూల్ ప్రకారం ప్రజలు శిబిరాలకు చేరుకొని కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఇలా చేయడం వల్ల ఎక్కువ రద్దీ ఉండకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉంటుందని తెలిపారు. జిల్లాలో 32 కంటి వెలుగు బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని, బృందాలన్నింటికి శిక్షణ ఇచ్చి, గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం నుండి శుక్రవారం వరకు వారానికి 5 రోజులు నిర్వహించాలన్నారు. ప్రతి రోజు కార్యక్రమం పూర్తి కాగానే మాడ్యూల్‌లో వివరాలు నమోదు చేయాలని అన్నారు. సిబ్బంది రానున్న ఐదు రోజులు అందుబాటులో ఉండి అన్ని పరికరాలు ముందస్తుగా చూసుకొని ఒకరోజు ముందుగానే సిద్ధంగా ఉండాలన్నారు. ప్రణాళికాబద్ధంగా సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో రవికుమార్, జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్, మెడికల్ ఆఫీసర్లు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

తలమడుగు: కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంలో భాగంగా మండల ప్రజలు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ హరీష్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రజలు జనవరి 18 నుండి మే నెల 11 వరకు ఉచిత కంటి వైద్య పరీక్షలను చేసుకోవాలని తెలిపారు. కంటి ఆపరేషన్ చేసుకున్న వారికి ఉచిత కళ్లద్దాలతో పాటు ఉచిత మందులు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమాకాంత్, ఎంపీఓ దిలీప్ కుమార్, సర్పంచ్‌లు కరుణాకర్‌రెడ్డి, గోవిందు, పోతారెడ్డి, ఎంపిటిసి చంటి పాల్గొన్నారు.

నార్నూర్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ కావలా రమేష్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ సర్పంచులు, వైద్య, ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వారీగా ఏర్పాటు చేయనున్న కంటి వెలుగు కార్యక్రమంలో చేపట్టాల్సిన విధి విధానాలపై చర్చించారు. సమావేశంలో ఎంపిఓ స్వప్నశీలా, హెల్త్ సూపర్ వైజర్లు సత్తవ్వ, ,చరణ్‌దాస్, టిఏలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

బోథ్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి తుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో అధికారులు, ప్రజాప్రతినిధులకు కంటి వెలుగులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులై కంటి చూపు లోపం ఉన్న ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలతో పాటు కళ్లద్దాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 18 నుంచి కంటి పరీక్ష కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కంటి పరీక్షలకు వచ్చే ప్రజలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ అతికొద్దీన్, డాక్టర్ నవీన్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.


భైంసాలో..

డిగ్రీ పరీక్షల్లో మరో 16 మంది డిబార్

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షల్లో గురువారం రాష్ట్రంలో 16 మంది డిబార్ అయ్యారని కాకతీయ యూనివర్సిటీ పరీక్షల విభాగం అధికారి మల్లారెడ్డి తెలిపారు. ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్‌లోనే 16 మంది డిబార్ అయ్యారు. ఇచ్చోడలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో ఐదుగురు, ఇచ్చోడలోని సాయి సమ్మత్ డిగ్రీ కళాశాలలో ముగ్గురు, రెబ్బెన ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ముగ్గురు, మంచిర్యాల రిమ్స్ డిగ్రీ కళాశాలలో ఇద్దరు, ఆదిలాబాద్ విద్యార్థి డిగ్రీ కళాశలలో ఇద్దరు, లక్షెట్టిపేట డిగ్రీ కళాశాలలో ఒకరు చొప్పున డిబార్ అయ్యారు.

జిల్లాలో పరీక్షల విభాగం అధికారి పర్యటన

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షలను పర్యవేక్షించడానికి యూనివర్సిటీ పరీక్షల విభాగం అధికారి మల్లారెడ్డి, అదనపు అధికారి నరేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా ముందుగా ఇచ్చోడ మండలంలోని ఛత్రపతి, సాయి సమత్, కాకతీయ, వివేకానంద డిగ్రీ కళాశాలలో పర్యతించారు. ఈ నేపథ్యంలో కాపీయింగ్‌కు పాల్పడిన 8 మంది విద్యార్థులను స్వయంగా అధికారులే డిబార్ చేశారు. అనంతరం ఆదిలాబాద్ పట్టణంలోని సైన్స్ డిగ్రీ కళాశాలలో పర్యటించారు. బుధవారం ఇచ్చోడలో స్క్వాడ్ బృందంపై దాడి చేయటంతో వారి పరామర్శించారు. అనంతరం సైన్స్, ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌లతో సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలపై చర్చించారు. విద్యార్థులు ఎవరైనా సరే కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. విద్యార్థులు చదువుకొని పరీక్షలు రాయాలని మల్లారెడ్డి సూచించారు.



తెలంగాణ క్రీడా ప్రాంగణ స్థలాల పరిశీలన

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని తిమ్మాపూర్, రోటి గూడ, లింగయ్య పల్లె, కొత్తపేట్ గ్రామ, పంచాయతీలలో నూతనంగా ఏర్పాటు చేసే తెలంగాణ క్రీడా ప్రాంగణ స్థలాలను గురువారం మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. అలాగే మండలంలోని ఇందంపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన మినీ బృహత్ పల్లె ప్రకృతి వనానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ క్రీడా ప్రాంగణాలు బృహత్ పల్లె ప్రకృతి వనాల స్థలాలను త్వరగా గుర్తించి పనులను ప్రారంభించాలన్నారు. పనులలో అలసత్వం వాయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అరుణారాణి, తహసీల్దార్ కిషన్, ఎంపీఓ రమేష్, ఆర్ఐ భానుచందర్ పాల్గొన్నారు.

ఘనంగా జీజాబాయి జయంతి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

ఛత్రపతి శివాజీ తల్లి, రాజమాత జీజాబాయి నేటి మహిళలకు స్ఫూర్తి ప్రదాయమని, భారతదేశంలో ఎంతోమంది వీర మాతలకు పేరెన్నికగన్న శివాజీ మహారాజ్ మాతృమూర్తి అగ్రగణ్యురాలని ఆరెకుల సంఘం అధ్యక్షుడు చంకపూరీ శంకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ జెండా వద్ద జీజాబాయి 425వ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిలబడిన యోధురాలు, మరాఠ యోధుల కుటుంబంలో జన్మించిన ఆమె యుద్ధవిద్యలో ప్రావిణ్యురాలు అలాగే గుర్రపు స్వారీ చేయడం, కత్తిమీద పాండిత్య పరక్రమదాయని జీజాబాయని, ఆమెను నేటి మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల గౌరవధ్యక్షుడు ఎలుములె శంకర్, ఉపాధ్యక్షుడు బొట్టుపెల్లి మోహన్, తిరుమరె శ్యాంరావు, దివాకర్, మారుతి, భగవాన్, మోహన్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యవంతమైన జీవితానికి దోహదం చేస్తాయని కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, ఎస్సై సోనియా అన్నారు. భట్టుపల్లి కోనేరు యువసేన ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ క్రికెట్ టోర్నమెంటును గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంటు నిర్వహించడం అభినందనీయమన్నారు. గెలుపోటములకు అతీతంగా క్రీడాస్ఫూర్తి అలవర్చుకోవాలని సూచించారు. క్రీడల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు విజయం సాధించినట్టే అన్నారు. గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని తెలిపారు. క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే వారికి క్రీడా కోటాలో ఉద్యోగాలు కూడా వస్తాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఆటలు ఆడేందుకు ప్రోత్సహించాలన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ మొత్తం 30 జట్లు టోర్నమెంటులో పాల్గొంటున్నాయని మొదటి బహుమతి రూ.25 వేలు, రెండవ బహుమతి రూ.12 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భట్టుపల్లి సర్పంచ్ మెస్రం ఉమా, ఉపసర్పంచి భాస్కర్ల శ్రీనివాస్, వంజిరి సర్పంచి ముంజం రమేష్, మాజీ ఎంపీటీసీ పోచయ్య, పర్వతి తిరుపతి, పర్వతి సురేష్, దుర్గం సంతోష్, రామిళ్ళ రమేష్, వంగరి ప్రవీణ్, మేరాజ్, రంజిత్, రామక్రిష్ణ, కిషన్ పాల్గొన్నారు.

కోడి పందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-కోటపల్లి

సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై వెంకట్ హెచ్చరించారు. గురువారం మండలంలోని జనగామ, ఆలుగామ గ్రామాల్లో ఎస్సై వెంకట్ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాలలో కోడి పందాలు అడటం చట్టరీత్యా నేరమని ఎవరైనా కోడి పందాలు అడినట్లు తెలిస్తే కఠిన శిక్ష అనుభవిస్తారని తెలిపారు. అలాగే పేకాట ఆడినట్లు తెలిసిన, పేకాట స్థావరాలు నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి మండలంలోని గ్రామ గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడిన, వాటిని ప్రోస్తహించిన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. సంక్రాంతి సంబరాలలో గాలి పటాలు ఎగరవేసే సమయంలో చైనా ముంజ దారం ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కిరణ షాప్ వాళ్లు ఎవరైనా చైనా ముంజ దారం అమ్మినట్లు తెలిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని తెలిపారు మండల ప్రజలందరూ ఆనందంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా సంక్రాంతి పండగ ఆనందంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో జనగామ ఎంపీటీసీ మరిషెట్టి తిరుపతి పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీ పరిధిలోని ప్రయివేట్ పాఠశాలల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. నస్పూర్‌లోని మదర్స్ ప్రైడ్ స్కూల్లో ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి, కరస్పాండెంట్ ఉపేందర్ ఆధ్వర్యంలో, ఎయిమ్స్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ మైదం రామకృష్ణ, ఆదిత్య ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ గోపతి సత్తయ్య ఆధ్వర్యంలో పండగ సంబరాలను గురువారం జరిపారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సంబరాల్లో ఎమ్మెల్యే దివాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతికి ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. రైతే దేశానికి వెన్నెముక అని, ఇది రైతుల పండుగని కష్టపడి పండించిన పంట రైతు చేతికి అందే సమయం, వారి కష్టానికి అందిన ప్రతిఫలానికి వారు ఈ పండుగను ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, ఎయిమ్స్ పాఠశాల డైరెక్టర్స్ రమణారెడ్డి, రాజు, ఆదిత్య పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పని తిరుపతి పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత




నవతెలంగాణ-తాండూర్

మండలంలోని తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన గోవిందుల శ్రీనివాస్ పీడీఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు గురువారం రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించి క్రమంగా తరళిస్తున్న బియ్యాన్ని పట్టుకున్నారు. తాహసిల్దార్ కవిత ఆదేశానుసారం రేషన్ షాపులను తనిఖీ చేసి గతంలో పీడీఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేసిన వారి ఇండ్లలో సోదాలు నిర్వహించారు. సోదాల్లో తంగళ్లపల్లి గ్రామానికి చెందిన గోవిందుల శ్రీనివాస్ ఇంట్లో ఆరు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించి 6 ఏ కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో ఎండీ ఎజాజుద్దీన్, మురళీధర్ రావు, దిగంబర్ వేణు ఉన్నారు

కోరుకున్న బొగ్గు సరఫరాకు సింగరేణి సంసిద్ధం

- విధ్యుత్తేతర సంస్థలకు ఈ-వేలం ద్వార ఫ్రిబిడ్
- ఐదు రాష్ట్రాలకు చెందిన 140 కంపెనీలు



ఎన్టీపీసీతో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఇరు సంస్థల ప్రతినిదులు (ఫైల్)

నవతెలంగాణ-జైపూర్

వినియోగదారుడు తమకు కావల్సిన గ్రేడ్ బొగ్గును తాను కోరుకున్న గని, సీహెచ్‌పీ నుంచి పొందేందుకు సింగరేణి సంస్థ అవకాశం కల్పించింది. అదేవిధంగా వినియోగదారులకు సరఫరా చేసే బొగ్గు నాణ్యతను నిర్ధారించడానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇండియన్ ఇన్‌స్ట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ వారి థర్డ్ పార్టీ శాంపిలింగ్ కోసం నియమించి థర్డ్‌పార్టీ నిర్ధారించిన గ్రేడ్ బొగ్గుకే వినియోగదారలు డబ్బులు చెల్లించే అవకాశం కల్పించారు. ఈ సంధర్భంగా విద్యుత్తేతర పరిశ్రమలకు ఈ-వేలం ద్వార బొగ్గు అమ్మకం కోసం ఇటీవల సింగరేణి సంస్థ ప్రీబిడ్ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలకు చెందిన సిమెంట్, స్పాంజ్ ఐరన్, క్యాప్టివ్ పవర్ ప్లాంట్ తదితర పరిశ్రమలకు చెందిన 140 మంది సింగరేణి ఏర్పాటు చేసిన ప్రీబిడ్ వేలంలో పాల్గొన్నట్లు సంస్థ వెల్లడించింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు 2016-17 నుండి ఇప్పటి వరకు 7 దఫాలు ఈ-వేలం ప్రక్రియ ద్వార 125 లక్షల టన్నుల బొగ్గును వినియోగదారులకు అందించినట్లు సంస్థ తెలిపింది. 8వ దఫా వేలం కోసం విధి విదానాలను ఎమ్ఎస్‌టీసీ సంస్థ సహకారంతో రూపొందించడం ద్వార ఈ-వేలంలో పాల్గొనడం సులభతరం చేసింది. లింకేజీ యాక్షన్‌లో వినియోగదారుడు తన ఇంటి వద్ద తను కోరుకున్న గని నుండి తను కోరుకున్న బొగ్గును పొందడానికి అవకాశం కల్పించింది. వేలం ద్వార బిడ్‌ను దక్కించుకున్న కంపెనీకి సింగరేణి 15 రోజుల వ్యవధితో లెటర్ ఆఫ్ ఇంటెంట్ ఇస్తుంది. బ్యాంక్ గ్యారంటీ సమర్పించిన 30 రోజుల్లోనే నాలుగు సంవత్సరాల పాటు చెల్లుబాటు అయ్యే విధంగా ఇందన సరఫరా ఒప్పందం చేసుకోవడం జరుగుతుంది. కాగా వినియోగదారుల సూచనల మేరకు 8వ దఫా ఈ-వేలంలో పొందుపర్చిన అంశాలను తగు విధంగా పరిశీలించి తగు విధమైన మార్పులకు గల అంశాన్ని పరిశీలించుటకు సంస్థ హామీ ఇచ్చింది. ఈ-వేలం 2023 జనవరి 17 నుండి ప్రారంభమవుతుందని, బిడ్ దక్కించుకున్న వారికి 2027 వరకు నిరాటంకంగా కోరుకున్న గ్రేడ్ బొగ్గును కోరుకున్న గని లేదా సీహెచ్‌పీ నుండి సరఫరా చేయడానికి సుముఖ:త వ్యక్తం చేసింది.

తెలంగాణ ఎన్టీపీసీ ప్లాంట్‌కు బొగ్గు సరఫరాకు ఒప్పందం

రామగుండంలో గల ఎన్టీపీసీ నిర్మించిన తెలంగాణ సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్‌ప్లాంట్‌కు సింగరేణి సంస్థ నుంచి బొగ్గు సరఫరాకు ఇటీవల ఇరు సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఫేస్-1లో 800 మెగావాట్ల ప్లాంట్‌కు సింగరేణి సంస్థ ఈ ఏడాది ఎప్రిల్ వరకు 4 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేయనుంది. వచ్చే ఏడాది నుండి ఫెస్-1లోని రెండు ప్లాంట్లకు కలిపి 80 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడానికి ఇరు సంస్థ మధ్య అంగీకారం కుదిరినట్లు సింగరేణి సంస్థ వెల్లడించింది. ఇప్పటికే రామగుండంలో గల ఎన్టీపీసీ వారికి 2600 మెగావాట్ల ప్లాంట్‌కు ఏడాదికి 112 లక్షల టన్నుల బొగ్గును సరఫరా చేస్తోంది. కొత్తగా నిర్మిస్తున్న తెలంగాణ ప్లాంట్‌కు కూడా బొగ్గును అందించనుంది. తెలంగాణ సహా దేశ వ్యాప్తంగా 8 రాష్ట్రాల్లో ఉన్న 13 ఎన్టీపీసీ ప్లాంట్లకు సింగరేణి సంస్థ ఏటా 139 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేస్తోంది. దేశాభివృద్ధిలో సింగరేణి భాగస్వామ్యం కావడం సంతోషకరమని సంస్థ అభిప్రాయం వ్యక్తం చేస్తోంది.

ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలో గురువారం ఉదయం స్వామి వివేకానంద జయంతి వేడుకలను యువజన సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. స్లేట్ పాఠశాల ప్రిన్సిపల్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో యువతతో కలిసి, తహసీల్దార్ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు భారీగా ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. స్నేహ యూత్ అధ్యక్షుడు దుమల రమేష్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫోన్ కాల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు భూమేష్, మల్యాల బాపన్న పాల్గొన్నారు.



రామకృష్ణాపూర్ : స్వామి వివేకానంద జయంతిని స్థానిక బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత దేశ హిందూ ధర్మం గొప్పతనం గురించి ప్రపంచానికి గొప్పగా చాటిచెప్పిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎల్పుల సత్యనారాయణ, మాస్ సత్యనారాయణ, పట్టణ ఉపాధ్యకులు సంగ రవి, వైద్య శ్రీనివాస్, బీసీమోర్చా జిల్లా నాయకులు ముద్దసాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు వేముల అశోక్, బేర అశోక్, మోర్చా పట్టణ అధ్యక్షులు బంగారు ప్రసాద్, కార్యదర్శి బైరి మల్లేష్, కూనమళ్ళ బాబు, దొరిశెట్టి సత్తయ్య పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సఖి ఆధ్వర్యంలో సన్మానం

మంచిర్యాల లయన్స్ క్లబ్, సఖి ఆధ్వర్యంలో జీఎస్‌ఆర్ ఫౌండేషన్ స్థాపించి విద్యార్థులకు, యువతకు, నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి సహాయం చేస్తున్న సింగరేణి సూపరింటెండెంట్ డాక్టర్ రాజా రమేష్‌కు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గురువారం ఘనంగా సన్మానించారు. అనంతరం రాజా రమేష్ బాబు మాట్లాడుతూ ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నీలస్తు, వారికి ధైర్యాన్ని ఇస్తు ఎన్నో సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ సఖి వారికి ధన్యవాదములు తెలిపారు. యువత చెడు అలవాట్లను వదిలి జీవితాలలో ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సఖి సభ్యులు మంగ, సుమ, జిఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, సురేందర్, రవీందర్, ఆకనపల్లి సురేష్, బద్రి సతీష్, కిరణ్ కుమార్, ఊపలపు సురేష్, మూర్తి, వంశీ పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-హాజీపూర్

కంటి జబ్బుల నివారణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ మందపల్లి స్వర్ణలత-శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం సర్పంచులు, ఎంపీటీసీలు, ఆశా కార్యకర్తలతో పాటు వైద్య శాఖ అధికారులతో కంటి వెలుగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను ఇవ్వడంతో అవసరమైనవారికి శస్త్ర చికిత్సతో పాటు మందులను ఉచితంగా అందించేలా సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. మండలంలో రెండు వైద్య బృందాలు రోజుకు 300 మందికి కంటి పరీక్షలు చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. వంద రోజుల పాటు కొనసాగునున్న కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులకు సహకరించి ప్రజలందరూ పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణలో అంధత్వానికి గురైన, కంటి సమస్య ఉన్న ప్రతి ఒక్కరికి అత్యున్నత స్థాయి నాణ్యత కలిగిన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహ్మద్ అబ్దుల్, జడ్పీటీసీ పుస్కూరి శిల్పా-శ్రీనివాస్ రావు, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి-రవి, ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, మండల వైద్యాధికారి లహరి, పడ్తన్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మల్రాజ్ రామారావు, సర్పంచ్‌లు ఆనే మల్లేష్, లగిషెట్టి లక్ష్మి, అన్నం మధుసుధన్ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన జీఎం



నవతెలంగాణ-నస్పూర్

కోలిండియా క్రికెట్ జట్టుకు ఎంపికైన శ్రీరాంపూర్ ఏరియా ఉద్యోగులను జీఎం కార్యాలయంలో ఆ ఏరియా జీఎం బి.సంజీవరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి కోల్ ఇండియా క్రికెట్ జట్టుకు ఎన్నిక కావడం చాలా సంతోషకరమైన విషయమని, అలాగే వారు ఈనెల 16 నుంచి 20 వరకు డబ్ల్యూసీఎల్ నాగపూర్‌లో జరిగే కోల్ ఇండియా క్రికెట్ పోటీలలో కూడా ప్రతిభ కనబరిచి సింగరేణి ఖ్యాతిని ఇనుమడింప చేయాలని కోరారు. శ్రీరాంపూర్ ఏరియా నుంచి ఎంపికైన క్రికెట్ క్రీడాకారులు బి. శశికాంత్ మైనింగ్ సర్దార్(ఆర్కే న్యూ టెక్), ఏనుగు రవి కిరణ్ జనరల్ మజ్దూర్ (ఎస్ఆర్పి 1), ఎస్ జగదీష్ జనరల్ మజ్దూర్ (ఆర్కే 7), ఎస్ మహేష్ కోల్ కట్టర్ (ఆర్కే 7), ఐ.చిరంజీవి హాలర్ ఆపరేటర్ (ఆర్కే 6), ఉద్యోగులకు ఎస్ఎల్‌పీ పదోన్నతి పత్రాలు అందజేశారు. అలాగే కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ పత్రములను అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్ఓ టు జీఎం త్యాగరాజు, డీజీఎం(ప) పి గోవిందరాజు, డీజీఎం (ఐఈడీ) కె.చిరంజీవులు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ పాల్గొన్నారు.

వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-హాజీపూర్

సంక్రాంతి సందర్భంగా మంచిర్యాల వాసవి క్లబ్, వనితా క్లబ్, కపుల్స్ క్లబ్, యూత్ క్లబ్బులు సంయుక్తంగా గురువారం స్థానిక వైశ్య భవన్‌లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు ముక్త శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలలో ముందు ఉంటున్న వాసవి క్లబ్స్ సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ సాంప్రదాయాన్ని అందరికీ తెలిసే విధంగా ఆడపడుచులకు రంగవల్లి పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ఇవ్వడం అభినందనీయమన్నారు. వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో మహిళా మణులను ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు, అలాగే పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు అందజేశారు. ఈ ముగ్గుల పోటీలలో జిల్లా గవర్నర్ కొండ చంద్రశేఖర్, కార్యదర్శి అప్పాల శ్రీధర్, అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పుల్లూరి బాలమోహన్, జిల్లా అధికారులు వుత్తూరు రమేష్, చిలువేరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కౌటాల

టీయుటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ గురువారం ఎమ్మార్సీ కార్యాలయ ప్రాంగణంలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు కాలం సూచి ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో పీజీహెచ్ఎంలు గావుడె హన్మంతు, అరుణ్ కుమార్, నానాజీ పాల్గొన్నారు.

ఓరియంట్ ఎండీకి ఆదివాసుల వినతి

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఎండీ క్షేత్రపాల్‌కు గురువారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. నిరుద్యోగ ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు, ప్రభావిత గ్రామాల అభివృద్ధి, ఓరియంట్ స్కూల్ డీఏవీలో ఉచిత విద్య, కంపెనీ టెండర్లలో ఆదివాసీలకు ప్రాధాన్యత, గిరిజనేతరులకు వారసత్వ ఉద్యోగాలు ఇవ్వకూడదని, గతంలో ఇచ్చిన హామీ మేరకు సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఆత్రం జంగు, మడావి వెంకటేశ్, ఆత్రం సంజీవ్, పెంద్రం హన్మంతు, పెంద్రం ప్రభాకర్, కనక రాజు, రాయిసీడం రాందాస్, ఆత్రం మహేశ్, తత్రా బీంరావు పాల్గొన్నారు.

కంటి వెలుగు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

నవతెలంగాణ-నస్పూర్



నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై మున్సిపల్ చైర్మన్ ఈసంపెల్లి ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 25 వార్డుల్లో కంటి వెలుగు క్యాంపులు ఏర్పాటు చేస్తామని, ఈ క్యాంపుల సమయంలో ఆయ వార్డుల్లో ప్రజలందరికీ కంటి పరీక్షలు జరిగేలా వార్డు ఆఫీసర్, ఆర్పీ, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు అందరూ కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. 25 వార్డుల్లో అన్ని ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ తన్నీరు రమేష్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, వైద్యదికారి వంశీకృష పాల్గొన్నారు.

కార్యకర్తలపై దాడులు జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత

- ఆంధ్రా పాలన నుండి సిర్పూరుకు విముక్తి కలగలేదని వ్యాఖ్య
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు నియోజకవర్గంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలకు ప్రాణనష్టం ఉందని, భవిష్యత్తులో ఏం జరిగినా స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, సీఎం కేసీఆర్‌లదే బాధ్యత అని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ప్రవీణ్‌కుమార్ చేపట్టిన బహుజన రాజ్యాధికార పాదయాత్ర గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఆంధ్రా పాలన నుండి విముక్తి పొందినా సిర్పూరు నియోజకవర్గం మాత్రం ఇంకా ఆంధ్రా పాలనలోనే మగ్గుతోందని అన్నారు. ఈ నియోజకవర్గ విముక్తి కోసం తాము చేపట్టే పోరాటంలో ప్రతీ ఒక్కరు కలిసిరావాలని పిలుపునిచ్చారు. సిర్పూరు పేపర్ మిల్లులో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బహుజన కార్మిక యూనియన్ నుండి తాము పోటీ ఎస్పీఎం ఎన్నికలలో పోటీ చేస్తామని అన్నారు. పాదయాత్రలో భాగంగా నియోజకవర్గంలో 80 గ్రామాలు పర్యటించామనీ, ఈ నియోజకవర్గ ప్రజలు దగాకు గురవుతున్నారని అన్నారు. ప్రాణహిత నదిపై తొమ్మిది ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా ఉన్నాయని అన్నారు. ప్రాణహిత ప్రాజెక్టును ఇక్కడి నుండి తరలించి ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని అన్నారు. ఎసీడీ పేరిట విద్యుత్ వినియోగదారులపై రాష్ట్ర ప్రభుత్వం అదనపు భారం మోపుతోందని అన్నారు. దీనిపై రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు. బెజ్జూరులో అర్షద్‌హుస్సేన్, సిర్పూరులో దుర్గం ప్రవీణ్ కుటుంబాలకు నష్టం జరిగితే దీనికి స్థానిక ఎమ్మెల్యేనే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. అసైన్డ్ భూములు, నోటిఫైడ్ భూములను ఎమ్మెల్యే అనుచరులు ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని, దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

16న కాగజ్‌నగర్‌లో బహిరంగసభ

ఈ నెల 16న కాగజ్‌నగర్‌లో బహుజన రాజ్యాధికార పాదయాత్ర ముగింపు బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. స్థానిక అంబేద్కర్ చౌక్‌లో నిర్వహించే ఈ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిడం గణపతి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అర్షద్‌హుస్సేన్, నాయకులు దుర్గం ప్రవీణ్, ముక్తార్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి
- జై జంగు జై లింగు దీక్షను స్వీకరించిన జెడ్పీ చైర్‌పర్సన్



నవతెలంగాణ - జైనూర్

ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించే బాధ్యత రాబోయే ఆదివాసీ తరాలపై ఉందని జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని జంగాం గ్రామ పంచాయతీ పరిధిలో గల రాంజీగూడ గ్రామంలో జై జంగో జై లింగో ఆలయం వద్ద జంగో లింగో గురువు భగవంత్‌రావు ఆధ్వర్యంలో జంగో లింగో దీక్ష మాలధారణ స్వీకరించారు. అనంతరం వంట పాత్రలను తనవంతు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని, వాటిని రాబోయే తరానికి అందించాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఆదివాసీ సంస్కృతిని కొనసాగించినప్పుడు ఆదివాసీ జాతి మనుగడ ఉంటుందన్నారు. జంగో లింగో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. జంగాం దీక్షభూమి దేవాలయంలో దీక్షభూమి పీఠాధిపతి కుమ్రం భగవంత్‌రావు చేతులమీదుగా జంగో లింగో దీక్షను స్వీకరించారు. దీక్షభూమిని దర్శించే భక్తుల కోసం ఇప్పటికే భవనం నిర్మాణ దశలో ఉందని తెలిపారు. త్వరలోనే భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. గతంలో ఇచ్చిన నిధులకన్నా మరిన్ని నిధులు అవసరముంటే తనవంతు ప్రహరిగోడకు, సైడ్‌వాల్‌కు నిధులు త్వరలోనే మంజూరుచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, కెరమెరి జెడ్పీటీసీ దుర్పతాబాయి, వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ యాదవ్, జంగాం సర్పంచ్ కుమ్ర శ్యాంరావు, భీంరావు, ఉయిక రమాకాంత్, ఎంపీటీసీ కుమ్ర భగవంత్‌రావు, మహిళలు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి వేడుకలు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలను గురువారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికాగో వేదికపై మన దేశ సనాతన ధర్మాన్ని, అధ్యాత్మికతను ఎలుగెత్తి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం, నియోజకవర్గ కన్వీనర్ వీరభద్రచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి చేరాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి అరుణ్‌లోయ, నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో

కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి తిరుపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్నైల్ సొసైటీ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

స్నైల్ సొసైటీ సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. గురువారం వివేకానంద జయంతి సందర్భంగా స్నైల్ సొసైటీ ఆధ్వర్యంలో రిమ్స్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు మార్గదర్శి స్వామి వివేకానంద అని, అతని అడుగుజాడల్లో నడుస్తూ యువకులందరూ ఏకమై స్నైల్ సొసైటీని ఏర్పాటు చేసుకొని అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమని అన్నారు. అంతకు ముందు వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. దాదాపు 50మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కేమ శ్రీకాంత్, నాయకులు పవన్ నాయక్, దయాకర్, బండారు దేవన్న, సభ్యులు రవికాంత్ యాదవ్, మహ్మద్ రఫీ, రామకృష్ణ, సాయిగౌడ్, విశాల్, వంశీ, మతీన్, కిరణ్ పాల్గొన్నారు.

కార్యాలయం ప్రారంభం

కలెక్టరేట్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన స్నైల్ సొసైటీ కార్యాలయాన్ని గురువారం కవి, రచయిత మంగారపు రమేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత వివేకానంద అడుగుజాడల్లో నడవాలని, మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు కేమ శ్రీకాంత్, భూరె సురేష్, రామకృష్ణ, మతిన్, ఆకాష్, వంశీ పాల్గొన్నారు.

ప్రధాన పైప్‌కు మరమ్మతులు

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

పట్టణంలోని మూడో వార్డు వాటర్ ట్యాంక్ నుండి తాగునీరు సరఫరా అయ్యే ప్రధాన పైప్ గురువారం ఉదయం చెడిపోయింది. విషయం తెలుసుకున్న చైర్మన్ అంకం రాజేందర్ వెంటనే సిబ్బందిని రప్పించి మరమ్మత్తు చేయించి ప్రజలకు సకాలంలో నీరు సరఫరా అయ్యేలా చూశారు. ఈ విషయం పట్ల కాలనీవాసులు వర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రత్నాకర్‌రావు, స్థానిక కౌన్సిలర్ విజయలక్ష్మి శంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్రె గంగాధర్ ఉన్నారు.

ఘనంగా కాన్వెంట్ స్కూల్ స్పోర్ట్స్ మీట్

నవతెలంగాణ-అదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కాన్వెంట్ హైస్కూల్‌లో వార్షిక క్రీడోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సంస్కృక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జానపద, దేశభక్తి గీతలపై విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. పాఠశాలలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే కార్యక్రమం కావడం విశేషం. కార్యక్రమంలో డీఎస్పీ ఉమేందర్, ప్రిన్సిపాల్ మరియా రోస్, మదర్ లిజండో, ప్రొవిన్సియల్ సిస్టర్ గ్రేస్లెట్, కాతలీక్ చర్చి వికార్ జనరల్ జోస్ మణికతన్, ఫాథర్ ప్రిన్స్, పావనరావు గోవర్ధనరెడ్డి, వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణ యజమానుపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కుభీర్

రైతులకు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్న దుకాణ యజమానులపై జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఇప్ప లక్ష్మణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ నిర్లక్ష్యం, లంచగొండితనం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనానరు. బాసర నుండి బుట్టాపూర్ వరకు యూరియా, డిఏపి, 2020ని అధిక రేట్లకు విక్రయిస్తున్నారని తెలిపారు. ఎరువుల దుకాణం యాజమానులను అడిగితే తాము యూరియా విక్రయించట్లేదని చెప్పి తప్పుడు మాటలు చెబుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి దుకాణ యజమానులపై చర్య తీసుకోవాలని, లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో ఉపాధ్యక్షులు గైని మురళీమోహన్, జిల్లా కమిటీ సభ్యులు జాన్‌పాల్ పాల్గొన్నారు.

పట్టనంలో అభివృద్ధికి నోచుకోని కాలనిలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని పలు కాలనీలు అభివృద్ధికి నోచుకోవడం లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ చిట్యాల సుహాసిని రెడ్డి ఆరోపించారు. గురువారం శ్రీరామ్ కాలనీ, కొత్త కుమ్మరి వాడలలో ఆమె విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కాలనీలలో మౌలిక వసతులు కల్పించడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందించాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

మున్సిపల్ పరిధిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రిలిమినరీ బడ్జెట్ సమావేశానికి కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి కోసం అధికారులు, కౌన్సిలర్లు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. చేపట్టాల్సిన పనులు, సంబంధిత ఖర్చు వివరాలతో పూర్తి స్థాయి నివేదిక రూపొందించాలని సూచించారు. ఈ నెల 18 నుండి నిర్వహించే రెండో విడత కంటి వెలుగును సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ ఛైర్మన్ ఆర్ గిరీష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నర్సింగ్ కళాశాలలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రిమ్స్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో గురువారం ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. ప్రతి నిత్యం చదువులో బిజీబిజీగా గడిపే విద్యార్థినులు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. కళాశాల ప్రాంగణంలో అందమైన రంగవల్లులు వేసి తమ నైపుణ్యాన్ని కనబరిచారు. సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియచేస్తూ పలువురు విద్యార్థినులు వేసిన ముగ్గులు న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు ప్రదానం చేయనున్నట్లు అధ్యాపకులు తెలిపారు.

ఏటీఎం చోరీ కేసును ఛేదించిన పోలీసులు

నవతెలంగాణ-అదిలాబాద్ టౌన్



ఏటీఎంలో చోరికి యత్నించిన కేసును పోలీసులు రెండు రోజుల్లోనే ఛేదించారు. నిందితుడిని పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా గురువారం ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ ఉమేందర్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పట్టణంలోని కైలాస్‌నగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ మహమ్మద్ ఏజాజ్ ఈ చోరీకి పాల్పడినట్లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని బస్టాండ్ ఎదుట ఉన్న ఎస్బీఐ ఏటీఎం చోరీకి ప్రయత్నం చేసే క్రమంలో సైరన్ మోగడంతో పారిపోయాడని తెలిపారు. మళ్ళీ మరొకసారి గురువారం తెల్లవారుజామున నాలుగు గంటలకు ఆదిలాబాద్ అశోక్ రోడ్డులోని కన్యకాపరమేశ్వరి దేవాలయం ఎదురుగా ఉన్న ఏటీఎం బూత్ ముందు ద్విచక్రవాహనాన్ని పార్క్ చేసి దొంగతనానికి ప్రయత్నించి యంత్రాన్ని పగలగొట్టారు. ఇంతలో పెట్రోలింగ్ పోలీసు అధికారులు అతన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్టు తెలిపారు. అతని వద్ద నుంచి దొంగిలించిన బైక్‌ను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో సీఐ సత్యనారాయణ, ఎస్సైలు జి.నారాయణ, ఏ హరిబాబు, అశోక్, అంజమ్మ పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో పర్యటించిన బెల్లంపల్లి ఏరియా జీఎం

నవతెలంగాణ - రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా తాండూర్ మండలంలోని నర్సాపూర్ పునరావాస కాలనీలో గురువారం బెల్లంపల్లి ఏరియా జీఎం దేవేందర్ పర్యటించారు. కాలనీలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్యం, నీరు, విద్యుత్ సౌకర్యాలను పరిశీలించారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో వసతుల కల్పనకు సింగరేణి సంస్థ ప్రాధాన్యతనిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏజీఎం ఎం తిరుమలరావు, డీజీఎం(సివిల్) ఆర్ సతీష్‌బాబు, డీపీఏ ఓసీ2 మేనేజర్ మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

భీమన్న సన్నిదిలో జీఎం పూజలు

తాండూర్ మండలంలోని అబ్బాపూర్, బెజ్జాల గ్రామాల పరిధిలోని భీమన్న ఆలయ వారోత్సవాల్లో జీఎం దేవేందర్ పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఉత్సవాల సందర్భంగా వసతులు ఏర్పాటు చేసినందుకు జీఎంకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్వత్‌రావు, అమృత్‌రావు, రంగు పటేల్, ఏజీఎఫ్ఎం తిరుమలరావు, డీజీఎం(సివిల్) ఆర్ సతీష్‌బాబు, డీపీఏ ఓసీ2 మేనేజర్ మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలలో ముందస్తు పండుగ సంబరాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

సంక్రాంతి పండుగ సంబరాలు ఆదిలాబాద్ పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో సంబరంగా సాగాయి. గురువారం ఫెస్టివల్‌ను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని రంగు రంగుల ముగ్గులతో ఆకట్టుకున్నారు. పండుగ విశిష్టత ప్రతిబింబించేలా రంగవల్లులు వేశారు. అటు బాలురు గాలిపటాలు ఎగరేసి సందడి చేశారు. మొత్తానికి పండుగ వాతావరణం కొట్టిచ్చినట్టు కన్పించింది.

కడెం : మండల కేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు వేసిన అందమైన రంగురంగుల ముగ్గులు ఉపాధ్యాయులను, స్థానికులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినిక్, ఉపాధ్యాయులు జిత్తు, రమాదేవి, రాజలక్ష్మి, అలేఖ్య పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కే పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని స్థానిక ఎస్ఆర్‌కే పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పాఠశాల యాజమాన్యం విద్యార్థినిలకు, ఉపాధ్యాయునిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న అందరికీ ప్రోత్సాహక బహుమతులు పాఠశాల డైరెక్టర్ పెద్దపల్లి ఉప్పలయ్య అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు కోల శ్రీనివాస్, దోకూరి సోమశేఖర్, అంబాల రాజేందర్ పాల్గొన్నారు.

తాడిచెట్టు పైనుంచి పడి గీతా కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని ఇందనపల్లి గ్రామానికి చెందిన గడ్డం రాజనర్సు తాడిచెట్టు పైనుంచి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గురువారం ఉదయం రోజులాగే కల్లు గీయడానికి తాటిచెట్టు ఎక్కాడు. అదుపుతప్పి కింద పడిపోయాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు రాజనర్సును హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. రాజనర్సు పేద కుటుంబానికి చెందిన గీతా కార్మికుడు కావడంతో, అతనిని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం మండలాధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్ కోరారు.

మెరుగైన వేజ్ బోర్డ్ సాధించాం



నవతెలంగాణ-కాసిపేట

జాతీయ సంఘాలు సమిష్టిగా కార్మికులకు 19 శాతం మెరుగైన ఎంజీబీ వేజ్ బోర్డ్ సాధించడం జరిగిందని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం కాసిపేట గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేస్తూ కార్మికులను బానిసలుగా చేసే విధానానికి వ్యతిరేకంగా తమ హక్కుల కోసం వేజ్ బోర్డు సాధన కోసమై సమ్మెకు సిద్ధమవుతున్న తరుణంలో కోల్ మినిస్టర్ నుండి పిలుపు రాగా ఈనెల 3వ తేదిన జరిగిన కలకత్తా సమావేశంలో ఎంజీబీ 19 శాతం సాధించడం గొప్ప విజయం సాధించుకున్న జీతాలపై కేంద్ర ప్రభుత్వం ఆదాయ పన్ను ద్వారా మనం మరింత నష్టపోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు సీఎం ఇచ్చిన వాగ్దానాలు ఇన్కమ్ టాక్స్‌ను రద్దు చేద్దామన్న అమలుపరచాలి లేదా పెయిర్స్‌పై ఇన్కమ్ టాక్స్ అధికారులకు ఇచ్చినట్టుగా కార్మికులకు కూడా మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు చిప్ప నర్సయ్య, దాగం మల్లేష్, బియ్యాల వెంకట స్వామి, ఎస్.నాగేశ్వరరావు, బొంకూరి రామచందర్, మీసుగు లక్ష్మీనారాయణ, రత్నం అయిలయ్య, కామేరా రాములు, వి.రాజేందర్ ఆడెపు రవీందర్, డికొండ నరసయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్



సంక్రాంతి పండగను పురస్కరించుకుని రంగవల్లుల పోటీలను ఉత్సాహభరిత వాతావరణంలో చేపడుతున్నారు. అందులో భాగంగానే గురువారం సాయంత్రం ఆదిలాబాద్ పట్టణంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో ఆర్టీసీ మహిళా ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రయాణ ప్రాంగణంలో వేసిన రంగవల్లులు పలువురిని ఆకట్టుకున్నాయి.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో పలు అభివృద్ధి పనులను గురువారం సిర్పూరు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రారంభించారు. స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తా నుండి సంజీవయ్య కాలనీ వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు పనులను మున్సిపల్ ఛైర్మన్ సద్దాం హుస్సేన్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో రూ. 18 లక్షలతో తీసుకువచ్చిన వైకుంఠరథాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, డీఈ రమాదేవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఎన్‌హెచ్ఎం పరిధిలో పీడియాట్రిక్, మెడికల్ ఆఫీసర్ (ఎంబీబీఎస్) ఆప్టోమెట్రిస్ట్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 17న జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

పట్టపగలే ప్రజాప్రతినిధిపై కత్తులతో దాడి

నవతెలంగాణ-ఇచ్చోడ

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ ఎదురుగా ఉన్న హోటల్‌లో పట్టపగలే ప్రజాప్రతినిధిపై కత్తులతో దాడి జరగడంతో మండల ప్రజలు ఉలిక్కి పడ్డారు. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సిరిచెల్మ గ్రామ ఉప సర్పంచ్ అబ్దుల్ అజీమ్, కేశవపట్నం గ్రామానికి చెందిన రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు ముస్తఫా బీఆర్ఎస్‌కు చెందిన వారు. వీరి మధ్య నాలుగు రోజుల క్రితం భూవివాదంలో మనస్పర్థలు వచ్చాయి. గురువారం మండల కేంద్రంలో హోటల్‌లో ఉప సర్పంచ్‌పై ముస్తఫా బీఆర్ఎస్ చెందిన నలుగురు వ్యక్తులతో కలిసి కత్తులతో దాడి చేశారు. గమనించిన స్థానికులు జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు.

పేదలను దోజుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

చార్జీల రూపంలో పేద ప్రజల నుంచి వసూలు చేస్తూ రూ.వేల కోట్లు సంక్షేమానికి కేటాయిస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు గొప్పలు చెప్పుకోవటం సిగ్గుచేటని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ విమర్శించారు. సర్చార్జీలు, అడిషనల్‌చార్జీల పేరుతో అధిక మొత్తంలో విద్యుత్ బిల్లులు రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో గురువారం ఆయన విద్యుత్ శాఖ బిల్లింగ్ కౌంటర్ వద్ద విద్యుత్ వినియోగదారులతో మాట్లాడారు. లెక్కకు మించి బిల్లులు వస్తున్న వైనాన్ని వినియోగదారులు ఆయనతో వాపోగా అక్కడి నుంచి ఎస్ఈ కార్యాలయానికి వెళ్లి అధికారులకు విషయం తెలియజేశారు. అనంతరం కార్యాలయం ఎదుట అధికారుల తీరుకు నిరసనగా నినాదాలతో చేశారు. ఆయనవెంట పార్టీ నాయకులు ఆకుల ప్రవీణ్, లాలామున్న, జోగు రవి, దినేష్ మటోలియ ఉన్నారు.

రూ.2 లక్షలు మోసం చేసిన వ్యక్తిపై కేసు

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రానికి చెందిన నలిగేటి రాజేందర్ అనే సింగరేణి ఉద్యోగి వద్ద గేదెలు ఇప్పిస్తానని రూ.2 లక్షలు మోసం చేసిన విషయమై హైదరాబాద్‌కు చెందిన కందిమల్ల ఆదినారాయణపై కేసు నమోదు చేసినట్లు కాసిపేట ఎస్సై గంగారాం తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. హైదరాబాద్‌కు చెందిన కందిమల్ల అదినారాయణ అనే వ్యక్తి డెయిరీఫాం నుంచి వచ్చానని, బెల్లంపల్లిలో డెయిరీఫాం ప్రారంభించానని, రూ.10 లక్షలు కడితే 10 గేదెలు ఇస్తామని, రూ.3.50 లక్షలు కడితే మిగతా రూ.6.50 లక్షలు లోన్ ఇస్తామని కాసిపేటలో నివాసం ఉండే సింగరేణి ఉద్యోగి నలిగేటి రాజేందర్‌కు వివరించాడు. అంత డబ్బులు కట్టలేనని, రూ.2 లక్షలు కడుతానని తెలిపాడు. దీంతో లోన్ రూ.8 లక్షలు, పాలు కూడా కొంటామని చెప్పడంతో రూ.2 లక్షలు చెల్లించాడు. దీంతో పాటు లోనుకు ష్యూరిటీగా మూడు ఖాళీ చెక్కులను కూడా తీసుకున్నాడు. లోన్ డబ్బుల కోసం, గేదెల కోసం గట్టిగా అడగగా చెక్ బౌన్స్ కేసు వేస్తానని, గేదుల లేవు, లోన్ లేదని బెదిరింపులకు పాల్పడడంతో, బాధితుడు నలిగేటి రాజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై వివరించారు.